

గ్రామీణ క్రీడాలను ప్రోత్సహించాలి : వ్యకాస

నవతెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని గ్రామాలలో నిర్మిస్తున్న క్రీడా మైదానాలను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ వ్యవసాయం కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ మండలంలోని కోడూరు గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి కీడులో నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను నిర్వహించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడా కార్యక్ర మాల్లో కార్మిక సంఘం మండల అధ్యక్షులు గోపనపల్లి రాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఈట భగవంతు.ప్రధానోపాధ్యాయులు రవిపాలు భాస్కర్ .ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు గ్రామ యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 13 జనవరి 2023

మాణిక్ రావ్ థాక్రెను కలిసిన జిఎంఆర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్రానికి ఆల్ఇండియా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్ రావు గాగ్రేస్ గురువారం జిల్లా పార్టీ అధ్యక్షులు జి మధు సూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని గాంధీ భవనంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కలిసి పార్టీ కార్యక్రమాలు నిర్మాణం గురించి వివరించారు.

అంతుచిక్కని అంతరంగం

- సంక్రాంతి తర్వాత చేర్పులు మార్పులు
- ప్రధాన పార్టీల రాజకీయ ఎత్తుగడలు
- పట్టుకోసం టీఆర్ఎస్ ,ఉనికి కోసం కాంగ్రెస్
- ప్రత్యామ్నాయం కోసం వామపక్షాలు





రాజకీయ పార్టీల నాయకుల మనసులు గుంభనంగా ఉన్నాయి.గతంలో ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకుల అంతరంగం బయటపడటం లేదు. ఈసారి జరిగే ఎన్నికల్లో మీరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో అంతు చిక్కడం లేదు. కొల్లాపూర్ జూపల్లి కష్టారావు, వనపర్తి రావుల చంద్రశేఖర్ రెడ్డి ,కొత్తకోట దయాకర్ రెడ్డి ,కూచుకుల్ల దామోదర్ రెడ్డి గతంలో రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేశారు.వచ్చే ఎన్నికలలో వీరి పాత్ర ఎలా ఉంటుందో చేప్పాలేము. సంక్రాంతి తర్వాత ప్రధాన నాయకుల పార్టీల పాత్ర తెలిసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.







నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రధాన నాయకుల పరిస్థితి నేడు దయనీయంగా మారింది. వనపర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, కొత్తకోట దయాకర్ రెడ్డి సీతా దయాకర్ రెడ్డి లు ఎటు నిర్ణయం తీసుకోలేని పరిస్థితి కనబడుతోంది. వీరంత ఎమ్మెల్యేగా ఉండి పారదర్శకంగా అభివద్ధి పనులు చేశారు. మచ్చలేని నాయకుడిగా రావుల చంద్రశేఖర్ రెడ్డికి మంచి పేరుంది. కొత్తకోట దయాకర్ రెడ్డి ఆయన సతీమణి సీతా దయాకర్ రెడ్డి సైతం రాజకీయంగా ఓ వెలుగు వెలిగారు. ఇప్పుడు టీడీపీ కనుమరుగు కావడంతో వీరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని పలువులు తెలిపారు. టీడీపీ లేకపోవడం మరో పార్టీలో వీరు చేరకపోవడం వల్ల వీరికి ఉండే అనుచరులు ఇతర పార్టీలోకి వలసలు పోతున్నారు. కొంతకాలంగా మీరు కాంగ్రెస్ లేదా బీజేపీలోకి చేరిపోతారనే వార్తలొచ్చాయి. సంక్రాంతి తర్వాత వీరు తమ రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు.

ముఖ్యంగా కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా 30 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన జూబ్లీ కష్టరావు పరిస్థితి డోలాయమానంగా ఉంది. కాంగ్రెస్ ,టీఆర్ఎస్‌లో ఉండి పలుమార్లు మంత్రి మంత్రి పదవులు నిర్వహించారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఇప్పుడు ఇక్కడి నుండి బీఆర్ఎస్ నుంచి బీరం హర్షవర్ధన్ రెడ్డికే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. జూపల్లి కష్టారావు కాంగ్రెస్ లేదా బిజెపిలోకి వెళతారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా సొంత క్యాడర్ బలంగా జూపల్లి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇక నాగర్కర్నూల్ నియోజకవర్గంలో పలుమార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన దామోదర్ రెడ్డికి అపూర్వ రాజకీయ అనుభవం ఉంది. రెండుసార్లు ఎంపీపీగా జడ్పీ చైర్పర్సన్ గా రెండుసార్లు ఎమ్మెల్సీగా పదవులు చేపట్టారు. ఇప్పుడు అతని కుమారుడు కూర్చున్న రాజేష్ రెడ్డి రాజకీయ ప్రవేశం చేయనున్నారు. నాగర్ కర్నూల్ నుండి మర్రి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ నుండి పోటీ చేస్తే స్వతంత్ర అభ్యర్థిగా నైనా రంగంలో ఉండే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సన్నిహితులు చెబుతున్నారు. జడ్చర్ల నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న ఎర్ర శేఖర్, కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయి. అయితే ఇక్కడ నుంచి మరో నాయకుడు అనిరుద్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇరువురిలో ఒక్కరికి అవకాశం వస్తే మరో నాయకుడు ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశాలున్నాయని పలువురు తెలిపారు.

సంక్రాంతి తర్వాత అనూహ్య పరిణామాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సంక్రాంతి తర్వాత రాజకీయ పరిణామాలు మారే అవకాశాలున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాలలో బలమైన ప్రజాబలం ఉన్నప్ప టికీ రాజకీయ పార్టీల నుంచి పిలుపు రావడం లేదని నాయకులు తెలిపారు. ఎన్నికలు మరో ఏడాది ఉండ గానే నియోజకవర్గాల్లో గెలుపు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొల్లాపూర్ జూపల్లి కష్టారావు ఇప్పటికే మండలాలను కలియ తిరుగుతున్నాడు. రావుల చంద్రశేఖర్ రెడ్డి, కొత్తకోట దయాకర్ రెడ్డి, ఎర్ర శేఖర్, కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సైతం తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు. సంక్రాంతి తర్వాత పార్టీలు మారడం స్వతంత్రంగా బరిలోకి దిగడమో తేల్చనున్నారు.

యువత ఉన్నత లక్ష్యాల కోసం ఎదగాలి :డిఐజి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో యువత ఉన్నతమైన లక్ష్యాలు ఎంచుకొని ఎదగడానికి నిరంతరం కృషి చేయాలని జోగులాంబ జోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ ఎస్ . ఎల్.చౌహన అన్నారు. బుధవారం స్వామి వివేకా నంద జన్మదిన సంద ర్భంగా జాతీయ యువజన దినం పురస్కరించుకొని గత వారం రోజులలో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మండల స్థాయి ఆటలా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికీ బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కవాతు మైదానం నందు జిల్లాలోని యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దాన కార్యక్రమము నందు పాల్గొని రక్త దానం చేశారు. కార్యక్రమంలో ఎస్ పి శ్రీఆర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ శ్రీ ఎ.రాములు,డీఎస్పీలు మహేష్, రమణారెడ్డి, ఆదినారాయణ, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, రెడ్ క్రాస్ సొసైటీ నటరాజ్ , డాక్టర్ శ్రీ శామ్యూల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ వ్యతిరేక మూకలపై నిరంతరం నిఘా :ఎస్పీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో సంఘ వ్యతిరేక మూకలపై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హలులో శాంతిభద్రతల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ మరియు గ్రేవ్ కేసుల పరిశోధన త్వరితగతిన పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలని అన్నారు. సంఘ వ్యతిరేక మూక కదలికలపై నిరంతరం నిఘా పెట్టడం చాలా ముఖ్యమని తెలిపారు. ర్యాగింగ్ /ఈవ్ టీజింగ్ కాలేజీ లలో చాలాజరుగుతుంటాయి కాలేజీ లపై యాంటీర్యాగింగ్ కమిటీ ని ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా పేట్టాలని వారు తెలిపారు.బాలకార్మికుల విముక్తి కోసం ఆపరేషన్ స్మైల్ టీం ని నియమించి కేసులు నమోదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.రాములు,డీఎస్పీలు మహేష్, రమణారెడ్డి, ఆదినారాయణ,లక్ష్మణ్, శ్రీనివాసులు, ఎస్ఐ.లు, పాల్గొన్నారు.

ఘనంగాఅలిశెట్టి ప్రభాకర్ జయంతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో గురువారం అలిశెట్టి ప్రభాకర్ 69వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ సాహసం అనే నిప్పుల మీద కాలాన్ని బలంగా ఉండేందుకు నెత్తుటితో ఊపిరి తీసుకొని కష్టాలనే చెమటని శిరగా నింపుకొని కళంగా మారి కష్టజీవుల కష్టాలను కవితగా మార్చి కన్నీళ్ల కర్తవాన్ని బోధించి దోపిడి వాదుల గుండెల్లో అగ్ని రగిలించిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని కోనియాడారు. కార్యక్రమంలో బోరోజు గిరి రాజా చారి డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ ,తగవుల వెంకటస్వామి, దప్పు నాగరాజు ,కొనేంటి వెంకటేశ్వర్లు ,ప్రవీణ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకుడు వేణుగోపాల చారి నాయకులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపూర్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చేందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని బొడగుట్ట కుత్నేపల్లి వద్ద చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంబొడగుట్ట కుత్నేపల్లి గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ గణేష్ (20), జెసిబి నేర్చుకోనూటకు ప్రతిరోజు రాఘవపూర్ వెళ్లేవాడు. రోజువారి లాగానే గురు వారం ఉదయం బయలుదేరాడు. గంట తర్వాత తమ అమ్మ పాయిజన్ తాగిందని ఇంటి నుంచి ఫోన్ వచ్చింది. వెంబడే హుటా హుటిన 220 సీసీ పల్సర్ బైక్ మీద అతివేగంతో బయలుదేరాడు మార్గమధ్యలో చుక్కంపేట నుంచి బోడగుట్ట తాండకు వెళ్లే దారి మధ్యలో కచ్చారోడ్ పై బైక్ స్కిడ్ అయి అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.

నేడు కంటి వెలుగు సమావేశం

మహబూబ్ నగర్ : కంటి వెలుగు నిర్వహణ ఏర్పాట్లపై ఈనెల 13న కంటి వెలుగు బృందాలతో మధ్యాహ్నం 3 గంటలకు ఐడిఓసి సమావేశ మందిరంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ తేజస్ నందన్లాల్ పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాహసిల్దారులు, ఎంపీఓలు అదేవిధంగా కంటి వెలుగు బృందంలోని అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించే సమన్వయ సమావేశానికి అందరూ హాజరు కావాలని ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాలకు హాజరయ్యే 18 సంవత్సరాలు పైబడి ఉన్నవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో సహా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించే గ్రామాలు,తేదీల పై పూర్తి సమాచారాన్ని గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. కంటి వెలుగు నిర్వహణకి అవసరమయ్యే సామాగ్రి ,వాహనాల ఏర్పాటు, బృందానికి భోజనం, వసతి ఏర్పాట్లు అన్నింటికీ ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణను ఆదేశించారు. అదేవిధంగా మరోసారి జిల్లా, మండలం స్థాయిలో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారు .

ఘనంగా మాతృ పూజోత్సవం

అలంపూర్ : అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం మాతృ పూజోత్సవ కార్యక్రమాన్ని విద్యా వికాస కమిటీ లింగం బావి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు డ్యాన్స్ వేశారు. విద్యార్థిని విద్యార్థులు వారి వారి తల్లులకు కాళ్ల కడిగే కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు వివిస్టి కంపెనీ వారు 8 లక్షలతో నిర్మించిన అదనపు గది, దాత భూషణ్ రెడ్డి 40 వేల రూపాయలు, పాఠశాల నిధులు 60 వేలతో చేసిన గ్రిల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకట రంగయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలాజీ కృష్ణకుమార్, రమణ గుప్తా ప్రధాన వక్త మహేష్ గుప్తా, వందేమాతరం ఫౌండేషన్ పోలీస్ చెన్నయ్య, ఎంపిటిసి జ్యోతి ధనంజయ, వివిస్టి కంపెనీ మేనేజర్ అభిలాస్ రెడ్డి, విద్యా వికాస కమిటీ చైర్మన్ వేమారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, లెర్లిన్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశ్వ మానవుడు వివేకానందుడు

మహబూబ్‌నగర్ :స్వామి వివేకానందుడు ప్రపంచం మెచ్చిన గుర్తించిన విశ్వ మానవుడు అని దుంబిని ఉన్నత పాఠశాల డైరెక్టర్ కె లక్ష్మణ్ గౌడ్ అన్నారు. బుధవారం వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి పొద్దుటూరి వెల్లారెడ్డి, ప్రిన్సిపాల్ షేక్ ఆర్ జి సారా మరియం పద్మజ పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగు ను విజయవంతం చేయండి : మంత్రి హరీష్ రావు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



18 నుండి నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టీ .హరీష్ రావుకు తెలిపారు. గురువారం రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో కంటి వెలుగు నిర్వహణకై చేసిన ఏర్పాట్లపై ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటి వెలుగు పై జిల్లా, మున్సిపల్ ,మండల స్థాయిలలో సమావేశాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీనియర్ అధికారులు కంటి వెలుగు శిబిరాలను సందర్శించే విధంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు, మండలాలలో అంగన్వాడీ ,ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం,వైద్య, ఇతర బృందాల నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశామని తెలిపారు. జిల్లాకు 47 దృష్టి పరీక్షలకు సంబంధించిన మిషన్లు వచ్చాయని, అదేవిధంగా కంటి అద్దాలు కూడా వచ్చాయని ,కంటి వెలుగుకు సంబంధించిన సామాగ్రిని ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన వెంటనే రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, ఆయా ప్రాంతాలలో మండల, గ్రామస్థాయిలో గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు సూచనలు ఇస్తూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతమయ్యేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కూడా భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులందరిని భాగస్వాములు చేయాలని ఆదేశించారు.16 నాటికి పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లును సిద్ధం చేసుకుని 18 నుండి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా నుండి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

మతోన్మాద గుండాలను అరెస్టు చేయాలి : ప్రజా సంఘాల నాయకులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నిజాంబాద్ జిల్లా కోటగిరి హైస్కూల్లో పనిచేస్తున్న మల్లికార్జున్ పై దాడి చేసిన ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలను వెంటనే అరెస్టుచేయాలి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా .ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కోటగిరి హైస్కూల్లో పనిచేస్తున్న దళిత ఉపాధ్యాయుడు పై దాడి చేసి అవమానకరంగా స్కూల్ నుంచి గుడి దగ్గరికి తీసుకెళ్లి బలవంతంగా అతనిపై దాడి చేసిన మతోన్మాదుల పైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ ఘటన రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల యొక్క మనోధైర్యాన్ని దెబ్బ తినే విధంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులకు నైతిక మద్దతు భరోసా ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, వారు ఆర్టికల్ 51 ఏ హెచ్ భారత రాజ్యాంగం ప్రకారం శాస్త్రీయ స్పృహ పరిశీలను తత్వాన్ని మానవ వాదాన్ని ఒక సంస్కారాలను సంస్కరణను పెంపొందించడం ప్రతి భారతీయుని విధి అన్నారు. ఆ వీధి నిర్వర్తించినందుకు దాడులు చేస్తూ ఉండడం చాలా దుర్మార్గమైందని అన్నారు . బావ ప్రకటన స్వేచ్ఛను ప్రాథమిక హక్కు లకు .భంగం కలిగేలా ఉందని అన్నారు . తక్షణమే అనిందితులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద అరెస్టు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల కుర్మయ్య, టీపీఎస్కే జిల్లా కన్వీనర్ కురుమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఐద్వాజిల్లా.కార్యదర్శి వి పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రజా సంఘాల నాయకులు మల్లెల మాణిక్యం రాజు, ఆది విష్ణు, ఈటె భగవంతు, శ్రీను భాను, ప్రసాద్, రాము, కృష్ణ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

నవతెలంగాణ బాలానగర్.

రాజాపూర్ కేజీబీవీ పాఠశాల ప్రధాన చార్యులు గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్లో 160వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల్ కన్వీనర్ ప్రశాంత్, జిల్లా హాస్టల్ కన్వీనర్ భాను,మహిళ కన్వీనర్ అర్చన , సాయికుమార్, ఉమేష్,చరణ్ పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గురువారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ పట్టణ ప్రముఖులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు సంజీవ నాయుడు, కార్యదర్శి రజినిబాబు, లెక్చరర్ కృష్ణమూర్తి, గురుదేవ్ పాఠశాల కరస్పాండెంట్ నందు, ఉట్కూరు సర్పంచ్ అయ్యస్వామి, జితేందర్ గౌడ్, శ్రీనివాసులు, రమణ, ముస్తఫా, బుజ్జి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ఓ పరిశ్రమ యజమాన్యం'

బాలానగర్ : ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన హరితహారం క్రీడా ప్రాంగణం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తే ఓ పరిశ్రమ యజమాని ఆక్రమించడంతో నాటిన హరితహారం మొక్కలు ఎండి పోవడంతో ఆ గ్రామ సర్పంచ్ ఎవరికి చెప్పినా ఫలితం లేకపోయింది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని పలుకుమీది తండా సర్పంచ్ మంజుల ప్రభుత్వం సూచించిన స్థలంలో హరితహారం మొక్కలు నాటారు పరిశ్రమ యజమాన్యం నీటిని పోయకుండా ముండ్లకంచ ఏర్పాటు చేశారుప్రభుత్వం యువకుల కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తే ప్రైవేట్ పరిశ్రమ యజమాన్యం ఆక్రమించి సర్పంచులు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను దూషించడంతో వారు గురువారం మీడియా ముందు వాపోయారు పరిశ్రమ యజ మాన్యం గేటు ఏర్పాటు చేశారు ఇందులో ఎవరు రావద్దని ఏర్పాటు చేయటంతో హరితహారం మొక్కలు ఎండు భార్య దిక్కుతోచని స్థితిలో సర్పంచ్ గురువారం గేటు గేటుని జెసిపి సహకారంతో తొలగించి వేశారు. యజమాన్యంపై రాజాపూర్ పోలీస్ స్టేషన్లో తేజ్ ఫిర్యాదు చేశారు. భూమిని విడిచేది లేదంటూ ఆయన తెలిపారు.

పది ఫలితాలపై కసరత్తు

- ఉత్తమ ఫలితాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు.
- ఒక్కొక్క రోజు ఒక టీచర్ కు బాధ్యత

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటడానికి మండల విద్యాశాఖ కసరత్తు మొదలుపెట్టింది. 100శాతం ఫలితాలపై లక్ష్యంగా ప్రణాళికలతో ముందుకు సాగుతుంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం, సాయంకాలం వేళల్లో ప్రత్యేక తరగతులను బోధిస్తున్నారు.



నవతెలంగాణ- తాడూర్

మండల వ్యాప్తంగా 9 ఉన్నత పాఠశాలలు, ఒకటి కేజీబీవీ పాఠశాలున్నాయి.ఇందులో బాలురు 170 బాలికలు135, కేజీబీవీలో 40 మంది బాలిక లున్నారు. మండల వ్యాప్తంగా 345 మంది విద్యార్థులు పది పరీక్షలకు రాయడానికి సిద్ధమవు తున్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం సాయంకాలం వేళల్లో ప్రత్యేక తరగతులను బోధిస్తున్నారు. విద్యార్థుల సందే హాలను నివృత్తి చేస్తారు. ఉదయం ఆయా సబ్జెక్టులలో విషయంలో రివిజన్ పాఠాలు బోధించే బోధిస్తూ సాయంకాలం వాటిపై విద్యార్థు లకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఉదయం 8:30 నుండి 9:30 వరకు సాయంత్రం 4:30 నుండి 5.40 గంటల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగు తున్నాయి. విద్యార్థులను మెరుగు పర్చడానికి స్పెషల్ క్లాసులు స్లిప్ టెస్ట్ నిరంతరం నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రత్యేక తరగతులు ఒక్కొక్క ఉపాధ్యాయులు ఒకరోజు బాధ్యతలు తీసుకొని విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేస్తారు.నిరంతర సాధనతో 100శాతం ఫలితాలు సాధిస్తామని సీనియర్ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

రోజు పరీక్షలు నిర్వహిస్తున్నారు



మా ఉపాధ్యాయులు రోజు నేర్పు కున్న వాటిపై పరీక్షలు నిర్వహిస్తు న్నారు. ఇలా చేయడం ద్వారా వంద శాతం మార్కులు సాధిస్తాననే ఏర్పడింది.

సూర్య శివ,
పదో తరగతి విద్యార్థి

ఉపాధ్యాయులకు ధన్యవాదాలు



జడ్పీ హైస్కూల్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మాపై మా ఉపాధ్యాయులు అభివృద్ధికి తోడ్పడుతున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

శివ జ్యోతి, విద్యార్థిని

100శాతం సాధిస్తాం



మండల వ్యాప్తంగా విద్యార్థు లను 100శాతం రిజల్టు రావడానికి ఉపాధ్యా యులు విద్యా ర్థులు ఎన్ని రామంగా కృషి చేస్తున్నాం

ఎంఈఓ ,భాస్కర్ రెడ్డి



రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ - ఆత్మకూర్

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రక్త,అవయవదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35మంది రక్తదానం చేశారని, 11మంది అవయవదాన అనుమతి పత్రాలు ఇచ్చినట్లు కార్యదర్శి బాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ రక్తదానం చాలా గొప్పదన్నారు. వివిధ సందర్భాల్లో మనిషికి ఎంతో అవసరమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ అవయవదాన కేంద్రం నిర్వహకులు జీ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ అవయవదానం చేయడం అంటే ఒక వ్యక్తికి మరో జీవితం ఇవ్వటం లాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, కార్యదర్శి భాను, శ్రీనివాసులు , రాజేష్ , మహేశ్వర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కుదుబ్ ద్దీన్, ఉపాధ్యక్షులు కలాం పాష, రామకృష్ణ ,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవెలబుల్ స్కూల్ ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి రూరల్ : 2023 – 24 విద్యాసంవత్సరానికి గాను బెస్ట్ అవెలబుల్ స్కూల్ పథకం కింద ఎంపిక చేయబడు షెడ్యూల్డ్ కులాల రెసిడెన్షియల్/ డే స్కాలర్స్ బాలబాలికలను చేర్చుకొనుటకు కొత్తగా ఆసక్తిగల పాఠశాలల యాజమాన్యం నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తెలిపారు. గత 5ఏళ్ల నుంచి పదవ తరగతి ఉత్తీర్ణత వందశాతం కలిగి ఉన్న పాఠశాలల యాజమాన్యం ఈ ఎంపికకు అర్హులు అని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల ఫీజు రెసిడెన్షియల్ 30000 నుంచి 42,000, డే స్కాలర్ వారికి రూ.20 వేల నుంచి 28 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆసక్తిగల పాఠశాల యాజమాన్యం 21 సాయంత్రం 5 గంటల్లోపు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం వనపర్తిలో సమర్పించాలని కోరారు.

' ఎకరాకు రూ.45 లక్షలు కేటాయించాలి '



వీపనగండ్ల : సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్కు లింక్ కెనాల్లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ. 45 లక్షలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. మండలంలోని సంగినేనిపల్లి, గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బొల్లారం గ్రామంలో శివారులో 56 మంది రైతులు 56 ఎకరాలు భూములు కోల్పోవడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా కొర్లకుంట వల్లవాపూర్ తండా వల్లవాపూర్ కల్వరాల వీపనగండ్ల గోపాల్దిన్నె సంఘీనేనిపల్లి గ్రామాలలో వందల ఎకరాలు భూములు కోల్పోనున్నట్లు తెలిపారు. రైతులకు నష్టపరిహారం ఎకరాకు 45 లక్షలు చెల్లించకుంటే రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా కమిటీ సభ్యులు సంగి నేనిపల్లి సర్పంచ్ ఆర్, మౌలాలి జిల్లా ఉపాధ్యక్షులు దేవన్న మండల అధ్యక్షులు కృష్ణయ్య నాయకులు ముత్యాలు రాజు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం కృష్ణయ్య కొల్లాపూర్ సీఐటీయూ డివిజన్ మాజీ కార్యదర్శి రామచంద్రయ్య గౌడ్ రైతులు ఈశ్వరయ్య ,కావలి నరసింహ, రామన్ గౌడ్, చిన్న బీరయ్య, ఎం కురుమయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

రేపు ఆటలపోటీలు

అమరచింత :మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

'పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లివ్వాలి '

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని, ఖాళీ స్థలం ఉన్నవారికి మూడు లక్షలు కేటాయించాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ బాలొరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ ,నరసింహ,పుల్లన్న, శ్రీను, రాజ్ కుమార్, రాధా, చంద్రకళ, రాధా, చంద్రకళ, కృష్ణమ్మ, సుజాత, కోటమ్మ, చందన తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు చేస్తే చర్యలు

వనపర్తి రూరల్ : మహిళలపై దాడులు చేస్తే చర్యలు తప్పవని వనపర్తి సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి రజిని హెచ్చరించారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలోజాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు, విద్యార్థులపై యాసిడ్ దాడులు జరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. విద్యార్థినులకు యాసిడ్, అటాక్స్ స్కీంపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు డీ కృష్ణయ్య, ఆంజనేయులు సుదర్శన్ రెడ్డి , హనుమంతు రెడ్డి , నరేష్, సాగర్, మంజుల పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ క్యాలెండరావిష్కరణ

చిన్నంబావి : మండల కేంద్రంలో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెరుమాల శ్రీనివాస్ ప్రజా దర్బార్ క్యాలెండర్ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రజాదర్బార్ రిపోర్టర్ బాలరాజు యాదవ్, పెరుమాల తిరుపతి, స్వామి, చారకొండ బాబు , చెన్నయ్య, కోశాధికారిమనీ నాయుడు. నాగరాజ్, దినేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భూపాల్ యాదవ్, కాన్సీరామ్, శ్రీకాంత్, వినోద్, బాబు రెడ్డి పాల్గొన్నారు.

14న ముగ్గుల పోటీలు

అమరచింత : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో దుంపాయి కుంటలో ఈ నెల 14న ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు ఐద్వా మహిళా సంఘం మండల నాయకురాలు అనంతమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు ప్రతి ఒక్కరూ గుడిసెల దగ్గరకు వచ్చి ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని కోరారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో బుధ,గురువారాలలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రత్యేకతను పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్ వివరించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు , విద్యార్థులు పతంగులను ఎగురవేశారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని మాస్టర్ మైండ్స్ స్కూల్ నందు సంక్రాంతి సంబురాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌతమ్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రగతి పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ప్రిన్సిపల్ మెహరాజ్ ఫాతిమా, కరెస్పాండెంట్ ఫాయజ్ ద్దిన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఉద్యమ క్యాలెండర్ ఆవిష్కరణ

విపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరి బొల్లారం, తూముకుంట నాగర్ల బండ తండా ఉల్వాపూర్ సంగినేనిపల్లి గ్రామాలలో మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఉద్యమ క్యాలెండర్ను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని కల్వరాల గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా మాజీ మంత్రి , వివేకానంద యూత్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పుల్లమాలలు వేసి నివాళులర్పించారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెబ్బేరు : తెలంగాణ రైతు సంఘం పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో విండో కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం 2023 క్యాలెండర్ను సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, విండో డైరెక్టర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాలొరెడ్డి, కార్యదర్శి పరమేశ్వర చారి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు, అవాజ్ జిల్లా కార్యదర్శి పెద్దకాజా, , జిల్లా నాయకులు బాలయ్య రైతు నాయకులు శాంతమూర్తి, కురుమూర్తి, బాలయ్య పాల్గొన్నారు.

చంద్రయ్యకు ఘన నివాళి

వనపర్తి : అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి డి చంద్రయ్య కు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ గురువారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి ఎం ఎం మధుకర్, కవి, రచయిత జొన్నజ్వల రాధాకృష్ణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్, సామాజిక కార్యకర్త గంధం నాగరాజ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డి కురుమయ్య పాల్గొని నివాళులర్పించారు.

'ఇండ్ల నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేయాలి'

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, వైస్ చైర్మన్ షాహిద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, రాచూర్ ఎంపీటీసీ వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వేతన వేతలు

- పారిశుద్ధ కార్మికులను కనీసం వేతనం అమలేదీ ?
- గత నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వవని వైనం
- గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికుల దుర్భరం జీవితం
- పట్టించుకొని పాలకులు

రాష్ట ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు వేతనం అమలు చేస్తామని ఎంతో గొప్పగా చెప్పుకున్న సర్కారు నేటికి అమలు చేయకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి దారుణంగా మారింది. రోజంతా పనిచేసి పూటగడవని పరిస్థితి దాపురించింది. చాలీచాలని వేతనం రూ.8500 చెల్లించి ప్రభుత్వాలు చేతులు దులుపు కుంటున్నారు.పెరిగే ధరలకు ఇచ్చిన వేతనం సరిపోక పంచాయతీ వర్కర్లు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ నుంచి వస్తున్న వేతనం రెండేళ్లకు ఒకసారి ఇస్తున్నారు. మరి చిన్న చిన్న గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో కార్మికులకు వేతనం ఇచ్చే పరిస్థితి లేదు.



నవతెలంగాణ- పాన్గల్

మండలంలో 28 గ్రామపంచాయతీ లున్నాయి. దాదాపు150 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. 12 గ్రామ పంచాయతీలకు వేతనం ఇవ్వలేక పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి దారుణంగా మారింది. వేతనం చెల్లించాలని చిన్న గ్రామపంచాయతీల కార్మికులు సర్పంచులు గ్రామ కార్యదర్శులకు అడుగుతే గ్రామ పంచాయతీ నుంచి పది నెలల నుంచి ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. గ్రామ పంచాయతీలో అభివద్ధి చేయలేక పోతున్న సర్పంచులే నిధులు రాకపోవడంతో అప్పుల్లో కూరుకు పోయామని సర్పంచులు తెలిపారు. కనీసం వేతనం పెంచి పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

చాలీచాలని వేతనం ఇస్తుంద్రు



ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు చాలీచాలని వేతనం ఇచ్చి పని చేయించుకుంటున్నారు. ప్రభుత్వం ఆదనంగా 26 వేల రూపాయలు పెంచి మామ్ములను ఆదుకోవాలి.

శుక్రు,
పారిశుద్ధ్య కార్మికుడు, తెల్ల రాళ్లపల్లి తండా

పుట గడవలేని పరిస్థితి



ప్రభుత్వం మాకు రూ.8500 గ్రామపంచాయతీ నిధుల నుంచి ఇస్తున్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేకపోతే జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాం. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పని చేస్తున్నాం రోజువారీగా కూలి 270 వస్తుంది పెరిగే ధరలకు ప్రభుత్వ ఇచ్చిన వేతనం సరి పోక నెలకు రూ.5000లు బాకీ తీసు కుంటున్నాం.

నాగన్న, పరిశుద్ధ కార్మికులు తెల్ల రాళ్లపల్లి

' విజన్ ఉన్న కేసీఆర్ '

కొత్తకోట : విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆరని, అందుకే ఆయన సేవలు దేశవ్యాప్తంగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోటలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సహాయ వ్యవసాయ సంచాలకుల కొత్తకోట డివిజన్ కార్యాలయాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల ప్రారంభించి మాట్లాడారు. రైతులు గౌరవంగా బతకాలంటే కేసీఆర్ దేశ ప్రధాని కావాలని కోరారు. ఏ రాష్టంలో లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ దేశ రాజకీయాల్లోకి వస్తున్నారని అన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి..

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్లో కి వస్తున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద కృష్ణకుమార్ తో పాటు 80 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. . అనంతరం కొత్తకోట మండలానికి సంబంధించి 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 5 మందికి రైతు భీమ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏడీ దామోదర్, ఎంపీపీ గుంత మౌనిక, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, వ్యవసాయ అధికారి షేక్ మున్నా, సీడీసీచైర్మన్ చెన్నకేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్, తాసిల్దార్ బాలెడ్డి, ఎంపీడీవో శ్రీపాద, పామపురం విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివా సులు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల నారాయణ, కోఆప్షన్ సభ్యులు మిషేక్, వసీం, నాయకులు పాల్గొన్నారు.

కంటివెలుగు విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే

కొత్తకోట : రెండవ విడత 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కొత్తకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆశ కార్యకర్తలు, అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎం, వైద్య అధికారులు, కంట వెలుగు సిబ్బందితో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంపై అవ గాహన సదస్సు నిర్వహించారు. . కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, తహసీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద, మండల విద్యాధికారి కృష్ణయ్య,నాయకులు వెంకటేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పెబ్బేర్/ఆత్మకూరు : సీఐటీయూ నూతన సంవత్సర క్యాలెండర్ను మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి ఆవిష్కరించారు. గురువారం మున్సిపల్ కార్యా లయంలో కార్మికుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. అలాగే ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ఆత్మకూరు సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ను ఆత్మకూర్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి, డైరెక్టర్ మాసన్న సీఐటీయూ, జిల్లా కార్యదర్శి శ్రీహరి, వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్యలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కరెస్వామి, కమిషనర్ జాన్ కృపాకర్, 3 వ వార్డ్ కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు గంధంరాముడు, ఉపాధ్యక్షులు సిద్ది రంజిత్ కుమార్, ప్రధానకార్యదర్శి గంగన్న, కోశాధికారి ఆయుబ్, బాలు, బాలయ్య , ఖాజా, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసచారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, వెంకట్, జిల్లా పోలీసు కార్యాలయం తాజుద్దీన్, సీసీఎస్ ఎస్సై, హృషికేశ్, ఐటీ కోర్ ఎస్సై, వేణు, జిల్లా కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యువజన దినోత్సవం

ఆత్మకూరు : ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని వివేకానంద విగ్రహం వద్ద యువజన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకనంద విగ్రహానికి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్యాదవ్ పూలమల వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్రెడ్డి , వైస్ ఎంపీపీ కోటేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు చెన్నయ్య ,రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ , ఆత్మకూరు కేఎస్. రత్నం, సబ్ ఇన్స్పెక్టర్ మహేష్గౌడ్ పాల్గొన్నారు.

వివేకానంద ఆశయసాధనకు కృషి చేయాలి

ఆత్మకూర్ : వివేకానంద ఆశయసాధనకు కృషి చేయాలి అని కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్కుమార్రెడ్డి అన్నారు. గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్కుమార్ రెడ్డి హాజరై గ్రామంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి తనసొంత ఖర్చులతో మెట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వివేకనంద విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోటేశ్వర్, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, గణేష్, మహేశ్వర్ రెడ్డి, మహమూద్,టీ వేణు, కృపాకర్ ,వినోద్, శ్రీనివాసులు, అశోక్ ,మురళి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

పెబ్బేరు : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ యువజన దినోత్సవాన్ని పెబ్బేరు పెబ్బేరు మండల కేంద్రంతోపాటు కంచిరావుపల్లిలో ఘనంగా నిర్వహించారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోవివేకానంద సర్కిల్లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు గంధం ఉత్తమ్ కుమార్, ఉపాధ్యక్షులు గంధం మధు కోశాధికారి మంద ఉదయ్ కుమార్, క్రీడా శాఖ కోళ్ల గౌతం, అంబేద్కర్ యువజన సంఘం మాజీ ఉపాధ్యక్షుడు జమపల్లీ వెంకటేష్, ఆర్గనైజర్ సెక్రటరీగంధం అరుణ్కుమార్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ -పెద్దమందడి/చిన్నంబావి

యువత స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకోవాలని పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి అన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాల సందర్భంగా వెల్టూరు గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నంబావి మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ ఆవరణలో వివేకానంద విగ్రహానికి జెడ్పీటీసీ వెంకటరమణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ లింగస్వామి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్ పాల్గొన్నారు.

' శివ స్వాములకు కుక్కర్ వితరణ '

శ్రీరంగాపూర్ : వాల్మీకి సంఘం అధ్యక్షులు సంపత్ నాయుడు మండల కేంద్రం లోని ఆది బసవన్న గుడి దగ్గర ఉంటున్న శివ స్వాములకు 7.5 లీటర్ల పప్పు కుక్కర్ వితరణ చేశారు. కుక్కర్ వితరణ చేసిన చేసిన సంపత్నాయుడుకు శివ స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

' పిల్లలు పాఠశాలలోనే ఉండాలి '

నర్వ : 6 నుంచి 14 సంవత్సరాల లోపు గల పిల్లలు పాఠశాల లో ఉండాలని సీఆర్పీ నర్సిములు అన్నారు. గురువారం నర్వ మండల పరిధిలోని పెద్ద కడుమూరు,కొత్తపల్లి గ్రామంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నర్సింలు,పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు తో కలిసి గ్రామాల్లో పర్యటించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు ప్రదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంఖ్యను పెంచాలని మున్సిపల్ కార్మికుల ధర్నా



వనపర్తి : వనపర్తి పురపాలక సంఘం కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని గురువారం ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అనిల్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో పట్టణం విస్తరించిన గ్రామీణ ప్రాంతాలు శ్రీనివాసపురం, మరికుంట, రాజనగరం, నాగవరము, నర్సింగా యపల్లి మున్సిపల్ పట్టణంలో చేరిన కార్మికుల సంఖ్య పెరగ లేదన్నారు. 26 వార్డులు ఉన్నప్పుడు ఉన్న కార్మికులు ఈరోజుకు కొనసాగుతు న్నారని, అందులో కూడా కార్మికులు తగ్గరన్నారు.కార్మికుల సంఖ్యలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుఎం. చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు గడ్డం కురుమయ్య, వాటర్ వర్కర్స్ అధ్యక్షులు సురేందర్, నాయకులు నరేష్, కే. మన్యం ,బాలు, జిల్లా నాయకులు యాదగిరి ,పద్మ, శాంతయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్

వనపర్తి : మునిసిపాలిటీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసి. జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మునిసిపాలిటీ పరిధిలోని అమలవుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలో అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్ లను, మీటర్ కనెక్షన్ లను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కన్యకా పరమేశ్వరీ దేవాలయం, మజీద్, కాళిక మాతా,,వీరాంజనేయ దేవాలయాలకు సంబంధించిన రోడ్ల విస్తరణ పనులలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి, పూర్ణ చందర్, మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, విద్యుత్ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడే లేఅవుట్లు ఉండాలి

వనపర్తి : ప్రభుత్వ నిబంధనలకు లోబడి లే అవుట్ లకు అనుమతి ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని లే అవుట్లను జిల్లా లేఅవుట్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం లేఅవుట్లలో అన్ని వసతులు 10 శాతం పార్కింగ్ భూమి ఏర్పాటు చేసేలా లేఅవుట్లను అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ వేణు గోపాల్, జిల్లా లేఅవుట్ కమిటీ సభ్యులు తాసిల్దార్ రాజేందర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఈ. ఈ. మల్లయ్య, రహదారులు భవనాలు, నీటిపారుదల ఈ ఈలు, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోలీసుల గస్తీ ఏర్పాటు చేశా :ఎస్పీ

వనపర్తి రూరల్ : సంక్రాంతి పండగకు ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి కొత్త వ్యక్తుల కదలికలపై దృష్టి సారించాలని కొత్తవారి కదలికలపై సమాచారం పోలీసులకు అందించాలని ఆమె తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు జిల్లాలో అన్ని చర్యలుచేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తూ పట్టణాలలో,గ్రామాల్లో,పగడ్బందిగా పోలీసుల గస్తీ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా అనుమానితులు,కొత్తవ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు గానీ కంట్రోల్ రూమ్ ఫోన్ 08545-21100, నెంబర్లకు,లేద సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

వనపర్తి : అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ కాలనీ లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి విద్యావతి గారు పద్మజ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల ,రేణుక , ఉపాధ్యక్షురాలు కవిత సుశీలమ్మ శోభ రంజాబి లావణ్య విద్యార్థినిలు లక్ష్మీ నరసింహ చిన్నారులు పాల్గొన్నారు.

చట్టాలపై కార్మికులకు అవగాహన

కల్వకుర్తి టౌన్ : వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కార్మిక శాఖ ఉప కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. గురువారం కల్వకుర్తిలో కార్మిక శాఖ ఈ పోర్టల్ పై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఈ పోర్టల్ లో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ పోర్టల్ లో పేర్లు నమోదు చేయించుకోవడం వల్ల కార్మికులకు అనేక ఉపయోగాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ అధికారి మహేందర్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

'రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి '

కొత్తకోట : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం కొత్తకోటలో సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నేషనల్ యూత్ డే సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సింగిల్ విండో సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ముందుగా కొత్తకోట బస్టాండ్ సమీపంలోని వివేకా నంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, డీసీఓ క్రాంతి, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశీధర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్, తహసీల్దార్ బలొరెడ్డి, ఎంపీడీవో శ్రీపాద, పామపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల నారాయణ, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న,ఖాజా, కిరణ్ పాల్గొన్నారు.

' క్రీడలతోనే మానసికోల్లాసం '

పెబ్బేరు : క్రీడలతోనే మానసికోల్లాసమని చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలో పీపీఎల్ క్రికెట్ టోర్నీని చైర్పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఆజాద్, హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పీపీఎల్ టోర్నమెంట్ను నిర్వహిస్తుండడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రామస్వామి, వైస్ చైర్మన్ మేకల కరస్వామి యాదవ్, మేకల ఎల్లయ్య యాదవ్, సత్యనారాయణ, వనపర్తి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వేమారెడ్డి, వనపర్తి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గోనెల సహదేవుడు, భాను ప్రకాష్ రెడ్డి, వనం రాములు, కారుపాకుల వెంకట్రాము లు, వార్డ్ కౌన్సిలర్ ఎల్లస్వామి, గోల్డ్ బాలస్వామి కేతన్ కుమార్, మంగరాయి మన్యం, గుడిసె నాగరాజు యాదవ్, కొంతం దయాకర్ రెడ్డి,డా" రాఘవేంద్రర్ రెడ్డి,అక్రమ్ ,స్పోర్ట్స్ అధినేత కృష్ణ కుమార్ రెడ్డి,అప్సర్ ఆర్గనైజర్లు చిన్న రాములు, అసాద్, చంద్రశేఖర్, ఉమా శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శుక్రవారం 13 జనవరి 2023

నిధులు మంజూరు చేయాలని వినతి



నవ తెలంగాణ- వెల్దండ

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలిశ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో పెద్దపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, నారాయణపూర్ సర్పంచ్ అంజినాయక్, రఘాయిపల్లి సర్పంచ్ రాములు, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులు నాయక్‌లు, ఎంపీ రాములుకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీరాములు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను నాయక్, సుమన్ నాయక్, బర్కం గణేష్, శ్రీకాంత్ నాయక్ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడికి సన్మానం



నవ తెలంగాణ -వెల్దండ

మండల నూతన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బాదేపల్లి మల్లేష్, ముదిరాజ్ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు కాటమోని శ్రీశైలంలను మండల గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, పుల్లారావ్, ఎర్రశ్రీను, శ్రీనివాస్ ముదిరాజ్ శేఖర్ రమేష్, జోగయ్య పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ల పంపిణీ



నవ తెలంగాణ- బిజినేపల్లి

పాలెం గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఆసరా పింఛన్ పంపిణీ కార్డులను లబ్దిదారులకు ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌గోవిందులావణ్య, నాగరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదల పెన్నిధిగా నిలిచిందన్నారు. అదేవిధంగా ఈ నెల18 నుంచి కంటివెలుగు పాలెంలో నిర్వహిస్తున్నారని అన్నారు. కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి కృష్ణయ్య, ఉపసర్పంచ్ చిక్కొంద్రరాములు, పంచాయతీ కార్య నిర్వహణ అధికారి చిన్నబీరయ్య, వార్డుమెంబర్లు ఐల రవీందర్‌రెడ్డి, సొప్పరి రాములు, స్వామి, శివకుమార్, ఎంపీటీసీ సోములమ్మ, ఏఎన్ఎం గజవర్ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీవీహెచ్పీ సమితి జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

నవ తెలంగాణ- వెల్దండ

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గుండాల గ్రామానికి చెందిన కొమ్ముమహేష్ నియమితులయ్యారు. ఈమేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దెరాజేష్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్ముమహేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్నిమండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటుచేస్తానని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన దూల కాశమ్మ (65) అనే వృద్ధురాలు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని మండల రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటు మంగి, మురళి, మంగి పెద్దనరసింహ, రిజ్వాన్, అంజి తదితరులు ఉన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ -వెల్దండ

మండలంలోని పోచమ్మగడ్డతండాలో ఐక్యతఫౌండేషన్, నవచైతన్య యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలను ఐక్యతఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు ఐక్యత ఫౌండేషన్ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. యువతచదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనసంఘ మండల అధ్యక్షుడు పంతులనాయక్, సర్పంచ్‌వరలక్ష్మి, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, నర్సింగ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు రమేష్‌రెడ్డి, రమేష్‌నాయక్, జగన్, కొండల్‌యాదవ్, రమేష్‌గౌడ్, రాహుల్, మహేష్ పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన

నవతెలంగాణ- తాడూరు

కంటి వెలుగుపై అవాగహన నిర్వహించారు. తెలంగణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమం ఈ నెల 18న ప్రా రంభం కానునండంతో ఎంపీడీవో కార్యాలయంలో వైస్ఎంపీపీ శివాలీల అధ్యక్షతనిర్వహించారు. మండలవ్యాప్తంగా సర్పంచులు, ఎంపీటీసీలు, ఐకేపీ సిబ్బంది, ప్రజాప్రతినిధులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో డా ఇస్మా యిల్ డా శివశంకర్, ఎంపీవో లక్ష్మన్, సూపరిం డెంట్ ఆంజనేయులు, సూపర్వైజర్ అశోక్, శ్రీనివాసులు, రాకేష్ గౌడ్, సంధ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కోడేరు: మండలంలోని బావాయిపల్లిలో గురువారం సర్పంచ్ కర్రెమ్మ చేతుల మీదుగా ఎమ్మెల్యేబీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశానుసారంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కును రాంబాబు కూతురికి రూ. 24వేలు, ఇంజమురి విజయమ్మ రూ. 12 వేలు, దేవరపాగ నాగయ్య రూ. 19 వేలు చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీరితోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



108 జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కురుమూర్తి

నవతెలంగాణ-తెలకపల్లి

జిల్లా 108ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన పైలెట్ కురుమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గురువారం సాయంత్రం తెలిపారు. మండలంలోని స్థానిక పీహెచ్‌సీలో జిల్లాస్థాయి 108ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షుడిగా కురుమూర్తి పైలెట్ ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్యగౌడ్ పైలెట్, ప్రధాన కార్యదర్శిగా టి లక్ష్మణ్, ఈఎంటీ ట్రెజరర్ అంతటి పర్వతాలును ఎన్నుకున్నారు. అనంతరం108 అత్యవసర సిబ్బంది ఎన్నికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో108 అత్యవసర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు కార్యక్రమానికి తగిన ఏర్పాటు చేయాలి

• రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



నవతెలంగాణ- కందనూలు

సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం ఈ నెల 18న అన్ని జిల్లాలలో ప్రారంభమయ్యేవిధంగా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశించారు. గురువారం కంటివెలుగుపై జిల్లా కలెక్టర్లు, ఆదనపుకలెక్టర్లు, వైద్య అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆయా జిల్లాలో చేపట్టిన సన్నద్ధత, ఇతర సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమం ప్రతిష్టాత్మకంతోపాటు చాలా సున్నితమైన కార్యక్రమం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 వైద్య బృందాలు వంద రోజుల్లో 16,533 వైద్య శిబిరాల్లో కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం ఇతర చికిత్సలు చేయనున్నందున ప్రతిచోట జాగ్రత్తలు పాటించి ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ నెల18న మధ్యాహ్నం ఒంటి గంటకు సీఎం కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారం భిస్తాం'ని వెంటనే అన్నిజిల్లాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభిం చుకోవాల ని సూచించారు. అన్ని వైద్య బృందాలకు వాహనాలు సమకూర్చాలని, అవసరమైన వైద్యయంత్రాలు, కంటిఅద్దాలు, వైద్యశిబిరాలకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. ప్రతిప్రోగ్రాంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి కంటివైద్య శిబిరానికి రోజుకు 130 నుండి 150 మంది వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. జిల్లాలో కంటివెలుగు వాట్సాప్ గ్రూప్ తయారు చేసి ప్రతిరోజూ వైద్యబృందం ఉదయం 9.00 గంటలకు ఒక ఫొటో సాయంత్రం 4గంటలకు ఒక ఫొటో గ్రూప్‌లో పోస్ట్ చేసేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతిరోజూ కలెక్టర్, ఆదనవుకలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, వైద్య అధికారులు కంటివైద్య శిబిరాలను ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ఈ జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 50 వైద్య బృందాలు ఏర్పాటు చేసి తగిన అవగాహన కల్పించడం, వైద్యసదుపాయాలు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 155, కొల్లాపూర్ - 93, అచ్చంపేట - 205, కల్వకుర్తి నియోజకవర్గంలో 78, జడ్చర్లకు సంబంధించి 16 వెరసి మొత్తం 547 కంటి వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు అందుకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ నుంచి వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రీజ్వి, కమిషనర్ శ్వేతామహంతి, జిల్లా నుంచి ఆదనవు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా వైద్య అధికారి డా. సుధాకర్‌లాల్, డీపీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

• ప్రిన్సిపల్ జిల్లా షెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాజేష్ బాబు



నవ తెలంగాణ- కందనూలు

ఫిబ్రవరి 11న జిల్లా కేంద్రంలోని జరిగే లోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కారమయ్యే విధంగా పోలీస్ ధికారులు, న్యాయ విభాగం సమ న్వయంతో పనిచేయాలని ప్రిన్సిపల్ జిల్లా షెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాజేష్ బాబు సూచించారు. గురువారం రెవెన్యూ, పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసి క్యూటర్లతో కోర్టుహాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి11న జిల్లాలో నిర్వహించనున్న జాతీయలోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీ లించి కక్షిదారులు రాజీకి వచ్చి పరిష్కరించు కోవలనుకునే వాటిని లోక్ అదాలత్‌లో పెట్టాలని ఆదే శించారు. రాజీమార్గం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలనుకునే కక్షిదారులకు లోక్‌అదాలత్ ఏంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కోర్టు పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించి ఇరు పార్టీలు లేదా ఎవరో ఒకరు రాజీ పడాలని అనుకునే వారు ఫిబ్రవరి, 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌కు హాజరై కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సదవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సబితా, జూనియర్ సివిల్ జడ్జిస్వరూప, ఎస్పీ కె.మనోహర్, డీఎస్పీ మోహన్‌కుమార్, కృష్ణకుమార్, సీఐలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎస్సైలు ఉన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ- వెల్దండ

క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట నాయకులు సంజీవ్ యాదవ్ అన్నారు. మండలంలోని పోతేపల్లిలో గురువారం స్వామి వివేకానంద యూత్ సభ్యులకు క్రికెట్ కిట్లు ను అందజేశారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్ రాష్టనాయకులు సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయ న్నా రు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీటీసీ చిట్టి కాదురం నాయక్, ఉపసర్పంచ్ సైదయ్య, టీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అలీవార్డు సభ్యుడు మార్కండేయ, వెంక టయ్య, సాయి కృష్ణ, వెంకటయ్య, తానేష్‌యాదవ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

అంధత్వాన్ని దూరం చేద్దాం: ఎంపీపీ



తిమ్మాజీపేట: అంధత్వాన్ని పూర్తిగా దూరం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి రెండోవిడత కంటి వెలుగును ప్రారంభించిందని దీనిని ప్రత్యేక ప్రణాళికతో నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టికృషితో విజయవంతం చేయాలని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలో ఉన్న రైతు వేదికలో ఎంపీపీ అధ్యక్షతన కంటివెలుగుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న రెండో విడతకంటి వెలుగును ప్రభుత్వం ప్రారంభించబోతుందని 18సంవత్సరాలు పైబడిన వారందరూ కంటిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో కార్యక్రమాన్ని మహిళా సంఘాలు, పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి సమన్వయపరచుకొని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం స్వప్న, ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీవో బ్రహ్మాచారి, స్థానిక ఎంపీటీసీలీలావతి, సూపర్వైజర్లు గౌస్, సురేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



కందనూలులో..

కందనూలు: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా నోడల్ ఆఫీసర్ కురుమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకానందుడు ఇచ్చిన ఆదర్శాలతో యువత ఆదర్శంగా ఎదగాలని సూచించారు. అలాగే స్వామి వివేకానంద జయంతిని పురస్క రించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో గురువారం డీఈవో కార్యాలయంలో డీఈవో గోవిందరాజులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనుమంత రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవికుమార్, శ్రీనివాస శర్మయాదగిరి ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రధా నోపాధ్యాయులు పర్వత్‌రెడ్డి, ఏసీ రాజశేఖర్‌రావు, సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లాఅధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షుడు బూసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలకపల్లి : స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వీ రాజ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని సీఎల్‌ఆర్ విద్యాసం స్థలో చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం మండలంలోని ఎంపీపీ కార్యాల యంలో ఎంపీపీ కొమ్ము మధు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆర్ రమేష్, విజయలక్ష్మి, ఉపసర్పంచ్ కృష్ణయ్య, ఎంపీడీవో చెన్నమ్మ, టౌన్ అధ్యక్షుడు బి సత్యం, నాయకులు సుందర్ రెడ్డి, సొంటే శ్రీను, డాక్టర్ గౌస్ మైనుద్దీన్, సురేష్, విద్యాసంస్థల ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్‌రెడ్డి, ఎస్ సందీప్‌కుమార్, అధ్యాపకులు భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆర్యవైశ్యమహాసభ ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఏబీవీపీ నగర కార్యదర్శి ఉమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం విజేందర్‌రెడ్డి, వాసవీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పూరి రమేష్, అసెంబ్లీ కో -కన్వీనర్ మల్లేష్, బీజేవైఎంపీ సీనియర్ నాయకులు జంగయ్య నాయకులు చరణ్, చంటి, నందు, శ్రీకాంత్, కుమార్, రమేష్ , కొండల్, సూదకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: నేటి యువత స్వామివివేకానంద ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద స్వామివివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, బీజేపీ జాతీయ నాయకులు మంగ్యానాయక్, మాజీ ఎంపీపీలు రామనాదం, పర్వతాలు, శ్రీకాంత్ బీమ, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రమోద్, బీసీ రాష్ట్ర నేత కాశన్న యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: స్వామి వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలో పోలీస్ శాఖ నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, సీఐ సైదులు, వెల్దండ సీఐ రామకృష్ణ, ఎస్సై రమేష్ యాదవ్, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, డాక్టర్ శివరాం, వైస్ ఎంపీపీ షాహిద్ పోలీస్ సిబ్బంది యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

పక్కప్రణాళికతో కంటి వెలుగు కార్యక్రమం

• ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ- బిజినేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక కంటివెలుగు కార్యక్రమాన్ని మండలంలో పక్కా ప్రణాళికతో నిర్వహించాలని గురువారం మండల పరిషత్ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18 నుంచి నాలుగు కంటి వెలుగు టీంలతో ప్రత్యేకంగా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిజినపల్లి, లట్టువల్లి, పాలెం, పరిధిలోని అన్ని గ్రామాల్లో గిరిజన తండాలలో ఈ నెల 18 నుంచి కంటివెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 18న పీహెచ్‌సీలో ఒకటీం ద్వారా మండలంలోని కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. మండల ప్రజలు శిబిరాలను వినియోగించుకొని, వారికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణయ్య, తాసిల్దార్ అంజిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ బీశ్రీకాంత్, డాక్టర్ ఎం శివకుమార్, డాక్టర్ బీ ఆలోచన, డాక్టర్ తేజస్విని, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి, విస్తీర్ణ అధికారులు శ్రీధర్, బాదం రాజేశ్వర్, వై. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశం ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 18 నుంచి రెండోవిడత కంటివెలుగు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో నాలుగు టీంలను మండలంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూ ర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్., మండల వైస్ఎంపీపీ ఎల్ దీపిక, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీటీసీల రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి, వెంకటస్వామి, శశికళ శివశంకర్, అధికారులు మండల వైద్యాధికారి డాక్టర్ అజయ్‌కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం..

• మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన లక్ష్మమని మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాంరెడ్డిపల్లికి చెందిన బెల్లరి పాపమ్మ(56) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు జంగారెడ్డి ద్వారా సమాచారం అందుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి (డీఎస్ఆర్) బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డీఎస్ఆర్ సభ్యులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేత

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో గొరిటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021-22 వ సంవత్సరంలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు నగదు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకుల్లో పాసైన 9 మంది విద్యార్థులకు నగదుతోపాటు బహుమతులను పూర్వ విద్యార్థులు జుట్టు ఉత్తరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సురేష్, తిరుమలేష్, తిరుపతయ్య, గోవిందప్ప, లక్ష్మీపతి, సరోజ తదితరులు ఉన్నారు.

ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ -కందనూలు

మండలంలోని దేశిటిక్యాల్‌లో పశువైద్యశాల సబ్‌సెంటర్‌ని గురువారం జిల్లా పశుసంహార్థక శాఖ అధికారి డా. జేవీ రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడుతూ.. రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే అధిక పశువైద్య కేంద్రాల్లో పునరుత్పత్తి ఏర్పాట్లు ఉన్నాయని అక్కడికీ వెళ్లలేని వారికి గోపాలమిత్ర కార్యకర్తల సమాచారం ఇచ్చి వారు కంటైనర్ ద్వారా మీ ఇంటికి వస్తారని, రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్నివసతులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన సూచించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కో-శాధికారి ఎం దశరథం నాయక్ అన్నారు. గురువారం మండ లంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని ఎంపీడీవో కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ వర్కర్స్‌కు ప్రతినెల జీతం ఇవ్వాలని, క్రమం తప్పకుండా నూనె, సబ్బులు, సానిటైజర్లు, బూట్లు, బ్లౌజులు, యూనిఫాములుఇవ్వాలని, అదేవిధంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, పంచాయతీ కార్మికులు మషన్న, మదిలేటి తదితరులు ఉన్నారు.





వెల్దండలో..

బాధిత కుటుంబానికి పరామర్శ



గట్టు: మండలం పరిధిలోని తుమ్మల చెరువు గ్రామానికి చెందిన చిన్నారి ప్రియాంక విద్యుత్‌షాక్‌తో బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి ఆర్థికసాయం అంద జేశారు. అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ విజయకుమార్, నాయకులు రమేష్ నాయు డు, జగదీశ్వర్‌రెడ్డి, కోటేష్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -కొల్లాపూర్



దిన దిన ప్రవర్తనమానంగా నవ తెలంగాణ ముందుకు సాగుతుందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం చిన్నంబావి మండలం పెద్దమారూరులో 'నవ తెలంగాణ' క్యాలెండర్‌ను ఆయన ఉమ్మడిజిల్లా ప్రతినిధి పరిపూర్ణంతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవతెలం గాణలో వస్తున్న వార్తలు యావత్ ప్రజల కష్టనష్టాలు కర్షక కార్మికుల జీవనస్థితిగతులపై వార్తలు రాస్తూ నిజాలను నిర్భయంగా ప్రజల్లోకి అందిస్తూ వస్తుందన్నారు. నేటి సమా జంలో ప్రజల చైతన్యంకోసం పనిచేసే నవ తెలంగాణ లాంటి పత్రికలు నేడు ఎంతో అవసరం అన్నార. ఆవిష్కరణ అనంతరం నవ తెలంగాణ పాఠకులకు ప్రజలకు ముం దస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిజూపల్లి కృష్ణారావు, అనుచరులు, సర్పంచులు తదితరులు ఉన్నారు

కంటి వెలుగుకార్యక్రమాన్ని సహకరించాలి

- సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి



నవ తెలంగాణ -ఊట్కూర్

కంటివెలుగు కార్యక్రమానికి ప్రతిఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పంచాయతీ భవనం దగ్గర కంటివెలుగుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచులు ప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమరెడ్డి, ప్రభుత్వ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 18 నుంచి 28 వరకు కంటివెలుగు కార్యక్రమం గ్రామంలో కొనసాగుతుందన్నారు. కంటివెలుగు పరీక్షలకోసం స్థలం త్వరలోనే పరిశీలించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతు, కో-ఆప్షన్ నెంబర్ షాబ్బు, ప్రజా ప్రతినిధులు, వైద్యసిబ్బంది, జనార్దన్, విజయ్, నర్సింహులు, అంగన్వాడీటీచర్స్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ -ధన్వాడ

ఎస్పీ ఆదేశాలమేరకు మండలంలోని గున్ముకులలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి విద్యార్థులకు కళాబృందం ఆధ్వర్యంలో మహిళలపై వేధింపులు, అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని, ఎవరికైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు వెంకటేశ్వర్లు, సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలో ఎస్పీ ఆదేశాలమేరకు గురువారం పెద్దచింతకుంట, కన్మనూర్, గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షిటీం పోలీసులు విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7901022492 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఏల్లప్ప, షిటీం పోలీసులు బాల్‌రాజ్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని అలంపూర్ సెక్టర్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు గత కొన్నిరోజులుగా వెట్టిచాకిరిపై చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న అంగన్వాడీలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఉపాధ్యాయులకు ఏ విధంగా జీతాలు వివిధ కార్యక్రమాలపై పథకాలు అమలవుతున్నాయో అంగన్వాడీ టీచర్లకు అదేవిధంగా కొనసాగించాలని గురువారం జెడ్పీసీఈవోకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, నర్మదా, నర్సమ్మ, మోహనదేవి, కృష్ణవేణి, హరిత, పద్మ, మాధమ్మ తదితరులు పాల్గొన్నారు

నేరల నివారణ కోసం ఫింగర్ ప్రింట్

ఊట్కూర్ :స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోముందస్తు నేరాల నివారణకోసం ఫింగర్ ప్రింట్ డివైస్‌తో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను గురువారం పోలీసులు తనిఖీ చేశారు. ఈ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీ చేయడంతో ఇంతకుముందు ఎక్కడైనా నేరంచేసిన, నేరస్తుల లిస్టులో ఉన్న వెంటనే తెలిసిపోయి వెంటనే అతని పట్టుకొని విచారించి మళ్లీ అటువంటి నేరాలు జిల్లాలో జరగకుండా ముందస్తు జాగ్రత్తచర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

మండల సమావేశాన్ని బైకార్టు చేసిన సర్పంచులు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని మండల సర్పంచులు బైకార్ట్ చేశారు. ఈ సందర్భంగా మండలసర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుందని, గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని, అలాగే రాష్ట్ర నుండి వచ్చే నిధులను కూడా ఇవ్వడం లేదని అందువల్ల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోతున్నామని గ్రామాల్లోని సర్పంచుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్మశానవాటికలు, రైతు వేదికలను, డంపింగ్ యార్డ్‌లను తదితర నిర్మాణాలనునిర్మిస్తే వాటి డబ్బులు రాలేదని, కొందరూ సర్పంచులు అప్పులపాలై తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సర్పంచులు సత్యం పగడాల చిన్నయ్య తదితరు సర్పంచులు పాల్గొన్నారు.



మరమ్మతు పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనఊరు- మనబడి కార్యక్రమంలో పాఠశాల భవనాల మరమ్మతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పెద్దతాండ్రపాడు, తుమ్మిళ్ల, రాజోలి, తూర్పు గార్లపాడు గ్రామాల్లో మనఊరు -మనబడి పనులను కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా పెద్దతాండ్రపాడులోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రూ. 28 లక్షలతో, ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.13 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లు, పాఠశాల భవనాలపై కప్పులు, ఇతర పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. తుమ్మిళ్లలో పాఠశాల భవనాన్ని వేరే చోటలో నూత నంగా నిర్మించాలని, గ్రామస్తులు కోరగా నూతన భవనానికి ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపుతామని, అప్పటి వరకు విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా పాతభవనానికి మరమ్మతులు చేసి, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం రాజోలిలోని తుమ్మలపల్లె పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. చేనేత కార్మికుల సమస్యలపై వారితో మాట్లాడారు.. మగ్గాలను పరిశీలించి, చీరలునేసే విధానాలను పరిశీలించారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలపై చర్చించారు. కొత్త రాజోలిలో వర్షాకాలంలో చేనేత కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదని, వర్షం వస్తే నీరు మగ్గంగుంతలో చేరుతుందని, సీసీరోడ్లు ఇంకా వేయాల్సి ఉందని సర్పంచ్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. అనంతరం రాజోలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆయా అధికారులతో చర్చించారు. అనంతరం తూర్పు గార్లపాడులో పల్లెప్రకృతి వనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్‌శర్మ జోషి, ఎంపీడీవో గోవిందురావ్, ఎంపీవో ఖాజా, జెడ్పీటీసీ సుగుణమ్మ, ఆంజనేయులు, తుమ్మిళ సర్పంచ్ రేణుక, పెద్దతాండ్రపాడు సర్పంచ్ శంకరమ్మ, రాజోలి ఉపసర్పంచ్ గోపాల్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు నిషాక్, పంచాయతీ సెక్రటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత కట్టుదిట్టం చేయాలి

జిల్లా ఎన్నికల సంబంధించిన ఈవీఎంల భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం ఉదయం జిల్లాకు వచ్చిన కొత్త ఈవీఎంలను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం గోదాంలో భద్రపరిచారు. కలెక్టర్ ఉదయం 9గంటలకే ఈవీఎం గోదాంకు చేరుకొని, రెండుపెద్ద వాహనాల్లో వచ్చిన ఈవీఎంలను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల సంఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశానుసారం కొత్తఈవీఎంలు హైదరాబాద్ ఈసీఎల్‌నుంచి జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. జిల్లాకు (1071) బ్యాలెట్ యూనిట్లు (837) కంట్రోల్ యూనిట్లు మొత్తం (1908) జిల్లాకు వచ్చాయన్నారు. ఈవీఎంలు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని పెట్టే సంఖ్యలు సరిచూసుకోవాలని వచ్చిన ఈవీఎంల సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీనిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీవో రాములు, గద్వాల తాసిల్దార్ వెంకటేష్, ఉండవెల్లి తాసిల్దార్ బద్రప్ప, సూపరింటెండెంట్ వరలక్ష్మి, రాజు, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సీపీఐ వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎస్పీ

ఇటిక్యాల -నవ తెలంగాణ

క్రీడలతో శరీర ధృఢత్వంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందని ఎస్పీ జె. రంజన్ రతన్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని పోతురాజు శంకరమ్మ సేవాదళం ఆధ్వర్యంలో ఓపెన్ క్యాటగిరి కబడ్డీటోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్, డీఎస్పీ ఎన్‌సీహెచ్ రంగస్వామిలు హాజరై కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువత క్రీడలలో పాల్గొనడంతో శారీరకంగా, ఆరోగ్యంగా ధృడంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరిం చాలని, అదే స్ఫూర్తిని నిజజీ



వితంలో అలవర్చుకోవాలన్నారు. ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జోగుల రవి, అడ్వకేట్ జలగరి అశోక్, మధుసూదన్ గౌడ్, దశరథం సాగర్, నాగరాజు యాదవ్, రాజేష్, అబ్దుల్లా, సంపత్, అంజి, అశోక్ పాల్గొన్నారు.



మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు

నవతెలంగాణ -ధరూర్

బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్స్‌కు సొంత భవనాన్ని నిర్మిస్తాం

- ఫొటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ 250 గజాల స్థలం
- భవన నిర్మాణానికి సంత నిధులు 25 లక్షల కేటాయిస్తాం
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాన- కందనూలు



ఫొటో వీడియోగ్రాఫర్ అసోసియేషన్‌కు 250 గజాల స్థలం స్వీకరించి వచ్చే ఫొటోగ్రాఫర్ దినోత్సవ నాటికి సొంత భవనాన్ని కట్టిస్తామని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని జిల్లా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుండటంతో ఫొటో వీడియో గ్రాఫర్లకు ఆదరణ కరువై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు ఉండడం బాధాకరమన్నారు. ఈ రంగంలో రాణించిన వారు ఎందరో ఉన్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఫొటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ భవనానికి 250 గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి రూ.15 లక్షల వరకు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ భవనం వచ్చే ఫొటోగ్రాఫర్ దినోత్సవం లోపు అందించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండలానికి ఐదు మంది నియోజకవర్గ కేంద్రంలో మరో ఐదు మందికి చొప్పున జర్నలిస్టులకు దళిత బంధు అమలు ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లికుండ నేతాజీ గౌడ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులకు శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ వైస్ చైర్మన్ బాబురావు, టీయూడబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లాఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కో-శాధికారి శైలేందర్, ప్రధాన కార్యదర్శి వెంకట్, కో-శాధికారి కేశవ్, వీరేంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి


నారాయణపేట టౌన్‌లో

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో వివేకానంద చిత్రపటానికి ప్రిన్సిపల్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కృష్ణవేణి పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు గొబ్బెమలు హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మల వంటి సాంప్రదాయబద్ధమైనటువంటి ముగ్గులను పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేశారు. పాఠశాలలో విద్యార్థులు హరిదాసు వేషాధారణలో ప్రత్యేకంగా తయారై హరిదాసు కీర్తనలను భజన చేస్తూ రాగయుక్తంగా ఆలపించారు. సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ఉజ్వల, నర్మదా, తిక్కయ్య, సల్మా, రాధిక, మెరునిస, మనిషా, శ్రీదేవి, కల్పన, రవళి, లక్ష్మీ, నిర్మల, పారిజాత, బూస్రా, మంజుల పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నర సింహులు మాట్లాడుతూ.. వివేకానందుడు ఇచ్చిన ఆదర్శాలతో యువత ఆదర్శంగా ఎదగాలని సూచించారు. యువకులు పెడ త్రోవ పడకుండా దేశ అభివృద్ధికి పాటుపడుతూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, ఉపాధ్యాయులు శివశంకర్, పరుశురాం, నర్సింహులు గౌడ్, నరసింహులు, హాజీ పాష, రాజు సాగర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలపరిధిలోని బిజ్వార్‌లో గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి జలసాధన సమితి జిల్లా కో -కన్వీనర్ హెచ్ నర్సింహ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహా నీయుడని వారి ఆదర్శాలతో యువత ఎదగాలని సూచించారు. అలాగే మండలంలోని తిప్రాస్‌పల్లిలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, తిప్రస్‌పల్లి సర్పంచ్ సుమంగళ స్వామి వివే కానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమురి, కిష్టప్ప, బా లచందర్, ఎంపీటీసీరవి, ఉపాధ్యా యులు మాణిక్‌ప్రభూ, సుజాత పాల్గొన్నారు.

ఉండవల్లి: యువతకు ఆదర్శంగా వివేకానంద జీవితాన్ని గుర్తు చేసుకోవాలని జెడ్పీ చైర్పర్సన్ సరిత అన్నారు. గురువారం మండలకేంద్రంలోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ.. స్వామివివేకానంద ఆదర్శంగా తీసుకొని నేటియువత ముందుకు నడవాలని కోరారు. అనంతరం ముగ్గులపోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో యువక మండలి ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖరెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ .. స్వామి వివేకా నందను నేటి యువత ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగుజాడలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువక మండల అధ్యక్షుడు పెంటమీది రవికిరణ్, కాటేకొండ రాఘవేందర్, కుసూరు రవి, యువక మండలి మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, జె మల్లయ్య ఎంపీటీసీ సీమగోపాల్, సూరిటి శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, కో, ఆప్షన్‌మెంబర్ మతిన్, సుధాకర్ గౌడ్, రామన్‌గౌడ్, రాజేష్, రామకృష్ణారెడ్డి, నాగరాజు, కమల్, లంబడి తిరుపతయ్య, సూర్యప్రకాష్, పెంటమీది సత్తయ్య, కే శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నవతెలంగాణ- మక్తల్

హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా నియోజకవర్గంలోని పలు రైస్ మిల్స్‌వద్ద జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ పద్మజారాణి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి శివప్రసాద్ రెడ్డి, డీఎం హథిరాం మొక్కలు నాటారు. అంతకుముందు పట్టణంలోని ఖానాపూర్ రోడ్డులో ఉన్న మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్‌తోపాటు చందాపూర్‌శివారులో ఉన్న వాసవీపవన్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్ వద్ద మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గురురాజారావు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు కాల్వ శ్రీనివాస్, బిలకంటి నర్సయ్య, నరహరి, ఉదయ్, బిలకంటి జగదీశ్, పవన్ కుమార్, రాఘవేంద్ర, తమ్మన్న, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వో విధుల నుంచి మినహాయించాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా పరిధిలో గృహ నిర్మాణాలు చేపట్టే యజమానులు ఇసుక కోసం మన ఇసుక వాహనాన్ని వెబ్సైట్ ద్వారా కోస్గి మండలంలోని వాగునుంచి బుక్ చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మన ఇసుక వాహనం వెబ్సైట్ ద్వారా పేట జిల్లాలో ఇస్తాను ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి అదే రోజూ లేక మరుసటిరోజూ ఇసుక సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. గృహ నిర్మాణాలు చేపట్టే వారు వెబ్సైట్ ద్వారా ఇసుకను బుక్‌చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీచేసిన జెడ్పీసీఈవో



ఇటిక్యాల -నవతెలంగాణ

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను సైతం వెలికితీసే విధంగా విద్యాబోధన చేయాలని జెడ్పీసీఈవో విజయనాయక్ అన్నారు. మండలంలోని ఆర్‌గార్లపాడులో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి విజయనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మనఊరు- మనబడి పనులను ప్రధానోపాధ్యాయులుతో కలిసి పరిశీలించారు. మన ఊరు మనబడి ప్రణాళి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చేయించాలన్నారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులను పుస్తక పఠనం చేయిం చి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టిక, మ ధ్యాహ్న భోజనం, విద్యార్థుల వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రాఘవ, స్థానిక ఎంపిటిసి మల్లేష్, పంచాయతీ సెక్రటరీ భాష, ప్రధానోపాధ్యాయులు ఖరేందర్, ధనుంజయ్, కురుమూర్తి, విద్యాకమిటీ చైర్మన్ ఇస్మాయిల్, గ్రామస్తులు ఉన్నారు.

సబ్సిడీ బియ్యం తగ్గించడం ఎంతవరకు సమంజసం

నవతెలంగాణ-కోడేరు

సబ్సిడీ బియ్యాన్ని ప్రభుత్వం ఒక కిలో తగ్గించి ఐదు కిలోలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ డిమాండ్ చేశారు. సబ్సిడీ బియ్యాన్ని రేషన్‌కార్డు లబ్ధిదారులకు గతంలో ఇస్తున్నట్లుగా ప్రతి మనిషికి ఆరు కేజీల చొప్పున ఇవ్వాలని, ఒక కేజీ బియ్యాన్ని రద్దు చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ, కూలీలు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గులపోటీ

నవ తెలంగాణ- ఊట్కూర్

సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముందస్తుగా మండలంలోని అవుసలోనిపల్లిలో యూ పీఎస్ పాఠశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నేటినుంచి పాఠశాలలకు సెలవులు ప్రకటిం చినందున సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు మహిళ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసిన విద్యార్థినులను హెచ్ఎం అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం అరుణ, స్వరూపరాణి, కాసిం భా స్కర్ పాఠశాల విద్యావలంటీర్లు వెంకటమ్మ, శ్రావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.




మరికల్‌లో..